పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

దేవుడు ప్రతి వస్తువును సృష్టినప్పుడు



వ్రాసిన వారు : Edward Hughes

వివరించిన వారు : Byron Unger; Lazarus

అనువాదము చేసినవారు: పూసల రాజు

దత్తత చేసుకున్న వారు : Bob Davies; Tammy S.

కథ 1 నుండి 60

www.M1914.org

Bible for Children, *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

తెలుగు Telugu





ఒక దాని తరువాత ఒకటి కొండప్రాంతాలను మరియు విశాలమైన ప్రదేశమును, సువాసన గలిగిన పూలును, మరియు పొడవైన చెట్లును, ఆక±శ ప్రక±శవంతమైన రెక్కలు గల పక్షులను, మరియు సందడి గల తేనెటీగలను, పోట్లాడుతూ సందడి గల తిమింగలాలను మరియు జారె నత్తలను చేసెను. నిజానికి దేవుడు ప్రతీదానిని చేసెను గనుక ప్రతీది ఉండెను.



ఆదియందు ప్రారంభానికిముందు, దేవుడు దే నినీ సృష్టించకమునుపు, దేవుడు తప్పమరేమి యు అక్కడ లేకుండెను. ప్రజలు కాని స్థలములుకాని వస్తువులు కాని మరేమియు లేకుండెను వెలుగైనను చీకటిఅయినను లేకుండెను. ఎత్తు పల్లములు లేకుండెను.



నిన్న రేపు అను దినములు లేకుండెను ఆదిఅంతము లేని దేవుడు ఒక్కడొక్కడే అక్కడ ఉండెను. అపప్పుడు దేవుడు యోచించెను. ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.



మరియు భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాదజలములపైన కమ్మియుండెను. అప్పుడు దేవుడు పలికెను. “అక్కడ వెలుగ్గు కలుగ్గును గాక”.

మరియు అక్కడ వెలుగు కలిగెను. దేవుడు వెలుగును పగలనియు చీకటికి రాత్రి అనియు పేరుపెట్టెను అస్తమయమును ఉదయమును కలుగుగ± ఒక దినమాయెను.



రెండవ దినమున, దేవుడు సముద్ర జలములను మహా సముద్రజలములను మరియు నదులను పరలోకముక్రింద క్రమపరిచెను. మూడవ దినమున, దేవుడు పలికెను, ఆరిన నేల కనబడును గ±క అని ఆలాగున జరిగెను.



దేవుడు గ్డడ్డిని మరియు పూలను పొదలను మరియు చెట్లను కలుగ్నును గాక అని ఆజ్ఞాపించెను. మరియు అవి కలిగెను. మరియు అస్తమయమును ఉదయమును కలుగ్నుగా మూడవ దినమాయెను.



అప్పుడు దేవుడు సూర్యుణ్ణి, మరియు చంద్రుడుని చేసెను, మరియు ఎవరూ లెక్కించలేనన్ని చాలా నక్షత్రములును చేసెను. అస్తమయమును ఉదయమున కలుగ్నుగా నాలుగ్నవ దినమాయెను.



అటుతరువాత దేవుని యొక్క జాబితాలో సముద్ర పాణులు మరియు చేపలు మరియు పక్షులు ఉన్నాయి. ఐదవ దినమున ఆయన కొమ్ములు గ్నల నోర్ర చేపలను మరియు చిన్న చిన్న రంగ్నుల చేపలను, పొడవైన కాళ్ళు కలిగిన పక్షిని మరియు కొద్దిగా చురుకుదనముతొ ఉండు పక్షులను చేసెను.



భూమిమీద ఉన్న నీరును నింపుటకు ప్రతీరకమైన చేపను ఆయన చేసెను మరియు ప్రతీ రకమైన పక్షిని ఆయన చేసెను. ఇవన్ని భూమిమీద మరియు సముద్రము మీద ఆకాశము క్రింద సంతోషించుటకు ఆయన చేసెను. మరియు అస్తమయమున ఉదయమున కలుగ్నుగా ఐదవ దినమాయెను.



అటుతరువాత దేవుడు మళ్ళి పలికెను. ఆయన చెప్పెను భూమిమీద బ్రతుకు జంతువులు పుట్టును గాక అని. అన్ని రకాలైన జంతువులు మరియు క్రిములు మరియు ప్రాకు జంతువులు కలుగ్నును గాక అని ఆజ్ఞాపించెను. అక్కడ భూమిని వణికించగ్నల ఏనుగ్నులు మరియు తీరిక లేకుండా ఉండే ఉభయచరములను, కొంటె కోతులను మరియు వికృతమైన ముసళ్ళును, ఒల్లు జలజరించె పురుగ్నులును మరియు మొండి చింపాజీలును, జిరాఫీల గ్నుంపులను మరియు ఉల్లాంసంగా మూలుగే పిల్లులను అన్ని రకాల జంతువులను ఆరోజున దేవుడు చేసెను. మరియు అస్తమయమున ఉదయమున కలుగ్నుగా ఆరవ దినమాయెను.



దేవుడు ఆరవ దినమున మరికొన్ని వాటిని చేసెను. అవి చాలా ప్రత్యేకమైనవి. ఇప్పుడు సమస్తము మనిషి కొరకు సిద్ధమాయెను. పొలములో ఇప్పుడు అహారము ఉన్నది. జంతువులు అతనికి సేవచేయుటకు కలవు. మరియు దేవుడు పలికెను మన స్వరూపమందు మనుష్యుని చేసి ఈ లోకమునకు నాయకునిగా చేసెదము అనుకొని దేవుడు మనిషిని ఆయన స్వరూపమందు సృష్టించెను.



దేవుడు ఆదాముతో
చెప్పెను. ఈ తోటలో
నీకు ఇష్టమైనదానిని తిన
వచ్చును. కాని మంచి
చెడులు తెలివినిచ్చు చెట్టు
యొక్క ఫలమును తినవద్దు
అనెను. నీవు ఆ చెట్టు
యొక్క ఫలము తినిన
యెడల కచ్చితముగా
మరణించెదవు.



15

మరియు ప్రభువైన దేవుడు చెప్పెను. ఆ నరుడు
ఒంటరిగా ఉండుట మంచిది కాదు అని. అతనికి నేను
ఒక సాటియైన సహాయకుని చేసెదను. దేవుడు అన్ని
జంతువులను పక్షులను ఆదాము యెద్దకు రప్పించెను.
వాటికి ఆదాము పేర్లను పెట్టెను. ఈ అప్పగింపబడిన
పనిని భహుషా చాలా తెలివిగా చేసెను. అయినను
ఆదామునకు సాటియైన సహాయము లేకపోయెను.



16

గాడనిద్రలో ఉన్న ఆదాము
ప్రక్కటిఎముకలో ఒక దానిని తీసి.
దేవుడు ఒక స్త్రీని ఆదాము
ఎముకనుంచి చేసెను. దేవుడు
చేసిన ఆ స్త్రీ ఆదాము కొరకు
కచ్చితముగా సరైన భాగ్యస్వామి.



17

దేవుడు ఆరు దినములో ప్రతీదానిని చేసెను. తరువా దేవుడు ఏడవ
దినమున ఆశీర్వాదించి మరియు విశ్రాంతి దినముగా చేసెను.
ఏదోను తోటలో, ఆదాము మరియు అతని భార్య అవ్వ దేవునికి
లోబడుటలో పరిపూర్ణమైన సంతోషమును కలిగియున్నారు.
దేవుడు వారికి ప్రభువుగాను, అన్ని ఇచ్చెవాడుగాను.
స్నేహితుడుగాను ఉండెను.

18

దేవుడు ప్రతీ వస్తువుని సృష్టించినప్పుడు

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రధము,

దీనిలో కనబడుతుంది

ఆదికాండము: 1-2

"మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది."
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యేహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!